క్లుప్తంగా

శ్రీరామనవమి ఉత్సవాలు ప్రారంభం

బొబ్బిలి: పట్టణంలోని డోలా మండపం వద్ద శ్రీరామనవమి ఉత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉత్స వమూర్తుల విగ్రహాలను పట్టణ వీధుల్లో ఊరే గించారు. కార్యక్రమంలో భాగంగా చేపట్టిన సీతారామలక్ష్మణ, శివపార్వతులు, అఘోరాల వేషధారణలు ఆకట్టుకున్నాయి.

ఎన్నికల విధుల నిర్వహణపై శిక్షణ



మాట్లాడుతున్న ఆర్‌డీవో సాయిశ్రీ

బొబ్బిలి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల విధుల నిర్వహణపై బీఎల్‌వోలు, సెక్టార్ అధికారులకు మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మే 13వ తేదీన జరిగే పోలింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించ డంపై శిక్షణార్థులకు ఆర్‌డీవో ఎ.సాయిశ్రీ పలు సూచనలు చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలను అతిక్రమించకుండా చిత్తశుద్ధి, నిబద్ధతతో పనిచేసి, మంచిపేరు తెచ్చుకోవాలని తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

రేగిడి: మండలంలోని చాటాయివలస గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం ఐసీఆర్‌పీ పైల తవిటినాయుడు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టిసారించాలని, ఈ వ్యవసాయం చేయడం ద్వారా ఆరోగ్యవం తమైన పంట చేతికిరావడంతో పాటు అధిక దిగుబడులు వస్తాయన్నారు. అనంతరం ఘన,ద్రవ జీవామృతాల తయారీని వివరిం చారు. కార్యక్రమంలో ఐసీఆర్‌పీ రమణ, సర్పంచ్ కరణం గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం



బూసాయవలస గ్రామస్తులకు ఎన్నికల నిబంధనలు వివరిస్తున్న సీఐ తిరుమలరావు, ఎస్‌ఐ జ్ఞానప్రసాద్

రామభద్రపురం: రానున్న ఎన్నికలు ప్రశాం తంగా నిర్వహించడమే తమ లక్ష్యమని, అం దుకు ప్రజలు కూడా సహకరించాలని సీఐ తిరుమలరావు, ఎస్‌ఐ జ్ఞానప్రసాద్ కోరారు. మండలంలోని బూసాయవలస, ముచ్చర్లవ లస గ్రామాల్లోని గ్రామపెద్దలు, ప్రజలతో మంగళవారం సమావేశమైన వారు ఎన్నికల నిబంధనలు వివరిస్తూ ఎన్నికల వేళ ఎవరూ తగాదాలకు పాల్పడవద్దని తెలిపారు. ఎన్నికల ప్రలోభాలకు లొంగవద్దని, ప్రతిఒ క్కరూ స్వేచ్ఛగా తమ ఓటుహక్కును సద్విని యోగం చేసుకోవాలన్నారు. అందరూ సోదర భావంతో మెలగాలన్నారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, అవాంఛ నీయ ఘటనలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆర్థికంగా బలోపేతం చేయాలి



సంఘ సభ్యులతో మాట్లాడుతున్న నాబార్డు డీడీఎం నాగార్జున

మెంటాడ: రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలని నాబార్డు డీడీ ఎం నాగార్జున అన్నారు. మండలంలోని లోతుగెడ్డలోని రైతు ఉత్పత్తిదారుల సంఘ సభ్యులతో మంగళవారం సమావేశమైన ఆయన సంఘ కార్యకలాపాలను అడిగి తెలు సుకున్నారు. వ్యవసాయ ఉత్పత్తులను మార్కె టింగ్ చేసి, ఆర్థికంగా లబ్ధి పొందాలని సభ్యు లకు సూచించారు. సంఘం బలోపేతమైతే నాబార్డు ద్వారా మరింత ఆర్థికసాయం అం దించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాబార్డు డైరెక్టర్ అడివమ్మ, సర్పంచ్ భీమారావు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

రాజాం సిటీ: మండల కేంద్రంలోని పలు అపా ర్ట్‌మెంట్‌ల వద్ద అగ్నిప్రమాదాల నివారణపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాజాం ఫైర్ ఎస్‌ఐ టి.ఎస్. ఎస్.జనార్దనరావు మాట్లాడుతూ గ్యాస్ లీకైన సమయంలో ఎక్కువగా ఆందోళన చెందుతూ పరుగులు తీయకుండా దగ్గరలోని బకెట్‌ను గానీ దుప్పటిని గానీ గ్యాస్‌బండపై కప్పాలని, అలా చేయడం ద్వారా మంటలు వ్యాపించ కుండా చేయొచ్చన్నారు. అనంతరం గ్యాస్ మంటను ఆర్పే విధానాన్ని మాక్‌డ్రిల్ ద్వారా చేసి, చూపించారు. కార్యక్రమంలో ఫైర్ ఏఎస్‌ఐ గోవిందరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే ప్రజలకు మరింత మేలు

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు



బొబ్బిలి: కలువరాయిలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: రాష్ట్ర ప్రజలకు మరింత మేలు జరగాలం టే వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే మళ్లీ అధికారంలోకి రావాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనా యుడు అన్నారు. స్థానిక పట్టణంలోని 26వ వార్డులో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహిం చిన ఎమ్మెల్యేకు ఆ ప్రాంత ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన ఈ ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మంచిని వివ రించారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, ప్రజాసంక్షే మమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగించారని, ఆయన హయాంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలతో పాటు అన్నివర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. ఓ వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం కొనసాగిస్తూ ప్రజల హృద యాల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్నారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలను పాదర్శకంగా అందించారని, వలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల వద్దకే సంక్షేమ పథకాలు పక్కాగా చేరవేశారన్నారు. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు మేలు జరిగేలా సంక్షేమ పథకాలు రూపొందించి, అమలు చేశారని, దీంతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. రాష్ట్రానికి మరింత మంచి జరగాలంటే రానున్న ఎన్నికల్లోనూ మళ్లీ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. అలాగే ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను, ఎంపీ బరిలో ఉన్న బెల్లాన చంద్రశేఖర్‌ను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందేలా ఆశీర్వదించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు, వైస్ చైర్మన్ రమాదేవి, పట్టణ అధ్యక్షుడు చోడిగంజి రమేష్‌నాయుడు, జేసీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ శంబంగి శ్రీకాంత్, నియోజకవర్గ ఇన్ చార్జ్ శంబంగి వేణుగోపాలనాయుడు, కౌన్సిలర్ మరిపి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి: మండలంలోని వాకాడవలస, కలువ రాయి, కుమందానపేట, కోమటిపల్లి, లింగంవలస, జగన్నాథపురం, కృష్ణాపురం గ్రామాల్లో ఎమ్మెల్యే శం బంగి వెంకట చినఅప్పలనాయుడు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆయా గ్రామాల ప్రజలు సాదరస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన ఈ ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుతం ద్వారా ప్రజలకు కలిగిన లబ్ధిని, మేలును వివరించారు. రానున్న ఎన్ని కల్లోనూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాల న్నారు. తనను కూడా ఎమ్మెల్యేగా మరోసారి గెలిపిం చాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నియోజకవర్గ జేసీఎస్ ఇన్‌చార్జ్ శంబంగి వేణుగోపాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ వచ్చేది.. జగనన్న ప్రభుత్వమే..



సంతకవిటి: తాలాడలో వృద్ధులకు ఫ్యాన్ గుర్తును చూపిస్తూ, ఓటేయాలని కోరుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలే రాజేష్

సంతకవిటి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లోనూ వైఎ స్సార్ సీపీ ప్రభంజనం ఖాయమని, మళ్లీ వచ్చేది జగనన్న ప్రభుత్వమేనని రాజాం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ అన్నారు. మం డలంలోని గరికిపాడు, సోమన్నపేట, కె.ఎస్.పే ట, తాలాడ, ఎస్.రంగారాయపురం, పుల్లిట, జి.ఎ స్.పురం, ఎస్.రంగారాయపురం గ్రామాల్లో మం గళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయ నకు ఆయా గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలి కారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన వైఎ స్సార్ సీపీ అధికారంలోకి వచ్చి పూర్తయిన 58 నెలల కాలంలో సీఎం జగనన్న జనాలకు చేసిన మేలును వివరించారు. రాష్ట్రం, ప్రజలు బాగుండా లంటే త్వరలో జరగబోయే ఎన్నికల్లోనూ మళ్లీ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, గెలిపించాలని కోరారు. అలాగే ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి, జగనన్నకు కానుకగా ఇవ్వాలని అభ్యర్థించారు. ఇదిలా ఉండగా, గరి కిపాడులో సర్పంచ్ యడ్ల రామకష్ణ, తాలాడలో ఎంపీటీసీ కనకల సన్యాసినాయుడు, జి.ఎస్. పురం, ఎస్.రంగారాయపురం గ్రామాల్లో ఎంపీ టీసీ యినమల మురళీకృష్ణ, పుల్లిట గ్రామంలో సానా జగదీష్‌లు ఎన్నికల ప్రచారం చేపట్టి, వైఎ స్సార్ సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమం లో జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహన్‌రావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ జి.స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ఓటమి తథ్యం

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పరిశీలకుడు మామిడి వాసునాయుడు



మాట్లాడుతున్న పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు వాసునాయుడు

రామభద్రపురం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ కూటమి ఓటమి తథ్యమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పరిశీలకుడు మామిడి వాసునా యుడు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన ఎన్నికల వేళ టీడీపీ నాయకులు ప్రకటించే మోసపూరిత హామీలను నమ్మి మోసపోవద్దన్నారు. 2019 ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో 99 శాతం వరకు నెరవేర్చడంతో అన్ని వర్గాల ప్రజల్లో సీఎం జగన్ నాయకత్వం పట్ల మరింత విశ్వసనీయత పెరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీ భారీ విజయంతో రికార్డు సృష్టిస్తుందని జోష్యం చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలంతా సమన్వయంతో పని చేసి ప్రభుత్వం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. పార్టీ గెలుపుతో పాటు ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న శంబంగి వెంకట చినఅప్పలనాయు డును, ఎంపీ బరిలో ఉన్న బెల్లాన చంద్రశేఖర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిచేందుకు కృషి చేయాలని కోరారు. ఆయన వెంట ఎంపీపీ చొక్కాపు లక్ష్మణ రావు, పార్టీ మండల అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మో నాయుడు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతల సిం హాచలంనాయుడు, పార్టీ మండల ఉపాధ్యక్షులు డర్రు పైడిరాజు, కటికి చిన్నారావు తదితరులు ఉన్నారు.

సీఎం జగన్‌పై దాడి అమానుషం

- బొబ్బిలి ఏఎంసీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు



తెర్లాం: సీఎం జగన్‌పై దాడిని ఖండిస్తూ నిరసన తెలుపుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

తెర్లాం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విజయవా డలో జరిగిన దాడి అమానుషమని బొబ్బిలి ఏఎంసీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు అన్నారు. మండలం లోని నందబలగ గ్రామంలో పార్టీ మండల అధ్య క్షుడు తెంటు సత్యంనాయుడు, ఎంపీపీ ప్రతినిధి నర్సుపల్లి బాబ్జీరావు, మాజీ ఎంపీపీ యర్రా రామి నాయుడుతో కలిసి సీఎం జగన్‌పై జరిగిన హత్యాయత్నాన్ని ఖండిస్తూ మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న చేపడుతున్న సభలకు విశేషమైన ప్రజాద రణ లభిస్తోందని, దీనిని చూసి ఓర్వలేని టీడీపీ కూటమి నాయకులు ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడి ముఖ్యమంత్రిపై దాడి జరిగేలా ప్రేరేపిం చడం అత్యంత హేయమన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా సీఎం జగన్ మళ్లీ రెండోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నందబ లగ మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, మండల సర్పం చ్‌ల సంఘం ప్రధాన కార్యదర్శి, కూనాయవలస సర్పంచ్ బోడెల విజయబాబు పాల్గొన్నారు.

సజావుగా మండల సర్వసభ్య సమావేశం



మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మణరావు

రామభద్రపురం: స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు అధ్యక్షతన మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమా వేశం సజావుగా జరిగింది. సార్వత్రిక ఎన్నికల నేప థ్యంలో ఏ విధమైన అజెండా, ఇతర అంశాలు, గ్రామాల సమస్యలు వంటివి చర్చించకుండా ప్రశాంతంగా ముగిసింది. ఎంపీపీ మాట్లాడుతూ రానున్న ఎన్నికలు సజావుగా జరిగేలా అందరం సహకరించుకుందామన్నారు. ఎంపీడీవో ఈశ్వ రమ్మ మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే తన దృష్టికి తీసుకురా వాలని ,ప్రశాంత ఎన్నికలకు అందరూ సహకరిం చాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అప్పికొం డ సరస్వతి, వైస్ ఎంపీపీలు బెల్లాన ప్రసాద్, పెంకి అరుణ, ఎంపీటీసీలు పెద్దింటి రాము, శిష్టు గౌరమ్మ, పప్పల నారాయణమ్మ పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమం కొనసాగింపు



రామభద్రపురం: ఎస్.సీతారాంపురం ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న పార్టీ నేతలు



రామభద్రపురం: నరసాపురంలో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న ఎంపీపీ లక్ష్మణరావు, తదితరులు



బాడంగి: ముగడ కాలనీలో ఎన్నికల ప్రచారంలో జిల్లా జేసీఎస్ కన్వీనర్ శ్రీకాంత్



తెర్లాం: నందబలగలో ఎన్నికల ప్రచారంలో పార్టీ మండల అధ్యక్షుడు సత్యంనాయుడు



తెర్లాం: చిననందబలగలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పార్టీ నేతలు



వంగర: మద్దివలసలో ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ సురేష్‌ముఖర్జీ, సర్పంచ్ గణేష్ బెనర్జీ



రాజాం: గడబపేటలో వైఎస్సార్ సీపీ నాయకుల ఎన్నికల ప్రచారం



రేగిడి: తాటిపాడులో వైఎస్సార్ సీపీ నేతల ఎన్నికల ప్రచారం



రాజాం సిటీ: పానుగుటివలసలో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే తలే భద్రయ్య, శ్రీనివాసరావు

వైఎస్సార్ సీపీ నేతలంతా ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. ప్రతిరోజూ ఇంటింటికీ వెళ్లి, ఈ ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం వివ రిస్తూ త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే మళ్లీ ఓటు వేయాలని కోరుతున్నారు. జగనన్నతోనే రాష్ట్రంలో సంక్షేమం కొనసాగింపు సాధ్యమని, రాష్ట్రం బాగుండాలంటే ఆయననే మళ్లీ మళ్లీ ముఖ్య మంత్రిని చేసుకోవాలని కోరుతున్నారు.

– సాక్షి నెట్‌వర్క్.

కొలతల ప్రకారం పనిచేస్తే గిట్టుబాటు వేతనం



మెంటాడ: వేతనదారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో లక్ష్మీబాయి



రాజాం సిటీ: వేతనదారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాసరావు

మెంటాడ: నిర్దేశిత కొలతల ప్రకారం పనులు చేస్తే గిట్టుబాటు అయ్యే వేతనం లభిస్తుందని ఎంపీడీవో లక్ష్మీబాయి తెలిపారు. మండలంలోని మీసాలపేట, కొప్పంగి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం పరిశీలించిన ఆమె వేతన దారులకు పలు సూచనలు చేశారు. వేసవి నేపథ్యం లో పని ప్రదేశంలో తాగునీరు, ప్రథమ చికిత్స కిట్, టెంట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

రాజాం సిటీ: కొలతల ప్రకారం ఉపాధి పనులు చేయాలని ఎంపీడీవో వావిలపల్లి శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని గార్రాజుచీపురుప ల్లిలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను మంగ ళవారం పరిశీలించిన ఆయన మాట్లాడుతూ వేసవి ఎండల నేపథ్యంలో రోజుకు రెండు పూటలా చల్లగా ఉన్న సమయంలో పనిచేయాలని తెలిపారు. గుయ్యానవలసలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీవో సాయిరాం పరిశీలించారు.

బాడంగి: మండల కేంద్రంలోని ఉపాధి కార్యాల యంలో ఉపాధి సిబ్బందితో ఎంపీడీవో అం జనేయులు మంగళవారం సమావేశమై, పలు సూచ నలు చేశారు. వేసవి ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా రోజుకు రెండుపూటలా చల్లగా ఉన్న సమయంలో మాత్రమే వేతనదారులతో పనులు చేయించాలని తెలిపారు. పని ప్రదేశంలో తాగునీరు, టెంట్లు, ప్రథమ చికిత్స కిట్ అందుబా టులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

రేగిడి: మండలంలోని పాతచెలికానివలస పెద్దచె రువు వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనుల దగ్గర వేతనదారులకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందజేశారు. వేసవి ఎండల నేపథ్యంలో వడదెబ్బ బారినపడకుం డా జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు ఏపీవో ఎస్.హరనాథరావు తెలిపారు

కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామా



రాజాం సిటీ: రాజీనామా పత్రాలతో లచ్చయ్యపేట-1 గ్రామ వలంటీర్లు



బొబ్బిలి: రాజీనామా చేసిన దిబ్బగుడివలస వలంటీర్లు



రామభద్రపురం: ఎంపీడీవో ఈశ్వరమ్మకు రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు



తెర్లాం: నందబలగలో రాజీనామా పత్రాలతో వలంటీర్లు



బొబ్బిలి: సన్మాన గ్రహీత వలంటీర్లతో వైఎస్సార్ సీపీ నాయకులు



రాజాం: రాజీనామా పత్రాలతో అంతకాపల్లి వలంటీర్లు



వంగర: రాజీనామా పత్రాలు చూపిస్తున్న రాజులగుమ్మడ వలంటీర్లు



మెంటాడ: రాజీనామా పత్రాలు చూపిస్తున్న వలంటీర్లు

రామభద్రపురం: మండలంలో వలంటీర్ల రాజీనా మాలు కొనసాగుతున్నాయి. మొత్తం 38 మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో ఈశ్వరమ్మకు మంగళవారం అందజేశారు. రాజీనామా చేసిన వారిలో మండల కేంద్రానికి చెం దిన 22 మంది, సోంపురం సచివాలయానికి చెం దిన ఒకరు, దుప్పలపూడి సచివాలయానికి చెందిన ఐదుగురు, కోటశిర్లాం గ్రామానికి చెందిన ఎనిమిది మంది, నాయుడువలసకు చెందిన ఇద్దరు వలం టీర్లు ఉన్నారు. వీరంతా తమ వ్యక్తిగత కారణాల తోనే రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు.

తెర్లాం: మండలంలోని నందబలగ, సుందరాడ గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న గ్రామ వలం టీర్లు స్వచ్ఛందంగా రాజీనామాలు చేసి, తమ రాజీ నామా పత్రాలను సచివాలయాల పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఇకనుంచి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

వంగర: మండలంలోని రాజులగుమ్మడ, కొప్పరవ లస, కొప్పర గ్రామాలకు చెందిన మొత్తం 15 మం ది గ్రామ వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. అనంతరం వీరంతా మండల పరిషత్ కార్యాలయం చేరుకుని, ఎంపీడీవో ఎస్.సాల్మాన్‌రా జ్‌కు రాజీనామా పత్రాలను అందజేశారు. ఐదేళ్లుగా ప్రజలకు సేవచేసే అవకాశం ఇచ్చిన సీఎం జగన న్నకు కృతజ్ఞతలని, వచ్చే ఎన్నికల్లో ఆయనను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.

వలంటీర్లకు సన్మానం..

బొబ్బిలి: పట్టణంలోని ఇందిరమ్మ కాలనీకి చెం దిన 26 మంది వలంటీర్లు మంగళవారం రాజీ నామా చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తామంతా స్వచ్ఛందంగా రాజీనామా చేశామని, ఇకనుంచి సీఎం జగన్ గెలుపే లక్ష్యంగా పనిచే స్తామని ప్రకటించారు. అనంతరం స్థానిక వైఎ స్సార్ సీపీ కార్యాలయానికి వెళ్లి, పార్టీ నియోజ కవర్గ జేసీఎస్ ఇన్‌చార్జ్ శంబంగి వేణుగోపాలనా యుడు, వార్డు ఇన్‌చార్జ్ చంద్రపూడి రమేష్‌లను మర్యాదపూర్వకంగా కలిసి జై..వైఎస్సార్ సీపీ.. జై జగన్ అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారిని నాయకులు, స్థానికులు కలిసి దుశ్శాలువా లతో సన్మానించారు.

రాజాం: మండలంలోని పలు గ్రామపంచాయతీ లకు చెందిన 75 మంది వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. ఇప్పటివరకు మొత్తం 123 మంది వలంటీర్లు రాజీనామా చేశారు.

బొబ్బిలి: మండలంలోని దిబ్బగుడ్డివలస గ్రామానికి చెందిన 15 మంది వలంటీర్లు మంగ ళవారం రాజీనామా చేశారు. ఇప్పటివరకు మొత్తం 219 మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను అధికారులకు సమర్పించారు.

మెంటాడ: మండలంలోని 19 సచివాలయాల నుం చి మొత్తం 180 మంది రాజీనామా చేశారు. తామం తా స్వచ్ఛందంగా రాజీనామా చేసినట్లు వారు తెలిపారు.

సంతకవిటి: మండలంలోని మోదుగులపేటలో 19 మంది, సిరిపురం సచివాలయం పరిధిలోని 28 మంది, వాలేరులో 15 మంది, సురవరంలో 14 మంది వలంటీర్లు రాజీనామా చేశారు

రాజాం సిటీ: మున్సిపాలిటీకి చెందిన 11 సచివాల యాల పరిధిలో ఉన్న 119 మంది వలంటీర్లు మం గళవారం రాజీనామా చేశారు. వారంతా తమ రాజీ నామా పత్రాలను సచివాలయ ఉద్యోగులకు అం దించారని మున్సిపల్ కమిషనర్ జె.రామప్పలనా యుడు తెలిపారు.

19న కౌన్సెలింగ్

వంగర: మండలంలోని మద్దువలస దగ్గరున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకు లంలో ఐదో తరగతిలో ప్రవేశాలకు సంబంధించి, ఈ నెల 19వ తేదీన శ్రీకాకుళం జిల్లాలోని పెదపాడులో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్.పద్మజ ఓ ప్రకటనలో మంగళవారం వెల్లడించారు. రిజర్వేషన్ల ప్రకారం సీట్లు భర్తీ చేయడం జరుగుతుందని, ప్రవేశ పరీక్ష రాసి, అర్హత సాధించిన విద్యార్థులంతా ఆ రోజు ఉదయం 9 గంటలకు కౌన్సెలింగ్‌కు హాజరుకావాలన్నారు. ప్రవేశ పరీక్ష హాల్‌టి కెట్, ర్యాంక్ కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, నాలుగో తరగతి స్టడీ సరి ఫికెట్, నాలుగు ఫొటోలు వెంట తీసుకురావాలన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

రేగిడి: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్ నూకాలమ్మ అన్నారు. మండలంలోని దేవుదళ, మజ్జిరాముడుపేట, అప్పాపురం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం సందర్శించిన ఆమె పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు రక్తహీనత బారినపడకుండా చూడాలన్నారు.

బాడంగి: స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో రామభద్రపురం, బాడంగి మం డలాల అంగన్‌వాడీ కార్యకర్తలతో మంగళవారం సమావేశమైన పీవో కె.రాజ్య లక్ష్మి మాట్లాడుతూ ఆటపాటలతో కూడిన విద్యనందించాలని సూచించారు.